www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
మంగళవారం
31-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 99
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 11

## ప్రజల ఆరోగ్యం భద్రత అంశాల్లో రాజీ ఉండదు

- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- 11, 12 వార్డుల్లోని మురికినీటి కాలువను పరిశీలించిన చైర్మన్

సిరి ఎఫెక్ట్



2

# పార్టీ జంప్ ప్రభావం!






### పటాన్‌చెరులో అధికారుల బదిలీలకు రంగం సిద్ధం?

- సీఎం దృష్టికి చేరిన వ్యవహారం
- పరిపాలనలో తటస్థతపై తీవ్ర అనుమానాలు

## మహిపాల్ రెడ్డి అనుకూల అధికారులపై వేటు?

5




పటాన్‌చెరు నియోజకవర్గంలో అధికారుల బదిలీల అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వ్యవహారం నేపథ్యంలో నియోజక వర్గంలో పనిచేస్తున్న కొందరు అధికారులపై ప్రభుత్వం వేటు వేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. గతంలో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన మహిపాల్ రెడ్డి, తనపై వచ్చిన ఆరోపణల మధ్య కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా మళ్లీ బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతూ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీసింది. రామచంద్రాపురం, (సిరి న్యూస్)

# ఉరితాడే దిక్కయ్యింది!



- కూతురు పెళ్లికి అప్పు పుట్టక తండ్రి ఆత్మహత్య
- పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం
- కన్నీరు మున్నీరైన కుటుంబం

3

మెదక్ ప్రతినిధి, మార్చి30(సిరి న్యూస్) మరి కొద్దీ రోజుల్లో ఆ ఇంట్లో పెళ్లి భాజాలు మొగేవి. కన్న కూతురుకు బంగారం లాంటి పెళ్లి సంబంధం కుదిరింది. ఎలాంటి కట్న కానుకలు ఇవ్వకున్నా పెళ్లికి ఒప్పుకున్న వరుడు దొరికాడు. ఆ కుటుంబమంతా ఎంతో సంబరంగా పెళ్లి చేసే రోజులు దగ్గర పడ్డాయి. ఇంతలోనే విధి వెక్కిరించింది. పెద్దల పండుగకు మేకను తీసుకొస్తానని ఇంట్లో చెప్పి తిరిగిరాని లోకానికి వెళ్ళాడు ఆ తండ్రి. మేకను తెచ్చేందుకే పైసలు పుట్టడం లేదు.. ఇంకా కూతురు పెళ్ళికి ఏలా పుడుతాయోనన్న ఆందోళన ఆ తండ్రిని ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించింది. ఒక్క క్షణం ఆలోచించకుండా కూతురు పెళ్లి చేయలేనేమోనని పాడుబడ్డ రైస్ మిల్లు లో మేకను తెచ్చేందుకు అంగడికి తీసుకెళ్లిన తాడుతో ఓ తండ్రి ఊరేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డారు. ఈ విషాద సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నార్సింగి గ్రామంలో చోటు చేసుకుంది.



## మహిపాల్ రెడ్డి అక్రమాలపై
# సిట్ వేయాలి

- పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్
- వందల కోట్ల అక్రమ మైనింగ్ ఆరోపణలు
- కోట్ల అవినీతిని చిన్న తప్పుగా చూపడం దారుణం
- భూ కబ్జాలు, క్రషర్ మాఫియాపై ఘాటు విమర్శలు

### ఎమ్మెల్యే ఆస్తులపై సమగ్ర విచారణ డిమాండ్

రామచంద్రాపురం, (సిరి న్యూస్ ): పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి అక్రమాలపై వెంటనే సిట్ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం రామచంద్రాపురం అశోక్ నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఘాటుగా విమర్శలు గుప్పించారు. నియోజకవర్గంలో అక్రమ మైనింగ్, భూ కబ్జాలు, క్రషర్ మాఫియా ద్వారా వేల కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని ఆరోపించారు.

5

## ముదురుతున్న భూ కబ్జా వ్యవహారం

- ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం ఆరోపణలు
- సెక్రటరీ సంతకాలు ఫోర్జరీ చేసి డాక్యుమెంట్లు సృష్టించారన్న సర్పంచ్
- అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ విమర్శలు
- వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

4



## పంటలు ఎండకుండా రైతులను ఆదుకోవాలి

- సింగూర్ నుంచి ఘనపూర్ కు 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

7

# ప్రజల ఆరోగ్యం భద్రత అంశాల్లో రాజీ ఉండదు



- **మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**
- **11, 12 వార్డుల్లో ని మురికినీటి కాలువను పరిశీలించిన చైర్మన్**




**గుమ్మడిదల, మార్చి 30 (సిరి న్యూస్):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని 11, 12 వార్డుల్లో నెలకొన్న మురికినీరు, దోమల బెడదపై సిరి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందిస్తూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ సోమవారం స్థానిక కౌన్సిలర్ తో కలిసి మురికినీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన సిరి న్యూస్ పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించడం మా బాధ్యత అన్నారు. 11, 12 వార్డుల్లో మురికినీటి నిల్వ వల్ల దోమల పెరుగుదలతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని అందుకే ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి వెంటనే చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి సర్వే నిర్వహించామని సమస్య తీవ్రతను అంచనా వేసి అవసరమైన పనులపై ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాలువల శుభ్రత, నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పిస్తాం అని స్పష్టం చేశారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే వెంటనే గుర్తించి పరిష్కారం చూపేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, శుభ్రత అంశాల్లో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుంది. ప్రజలు కూడా సహకరించి పరిశుభ్రతను పాటించాలని అని చైర్మన్ సూచించారు. స్థానిక కౌన్సిలర్ మాధవి మాట్లాడుతూ, వార్డులలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ పరిశీలనలో నాయకులు సత్యనారాయణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



siridaily.com

**మురికినీరు, దోమల బెడదతో 11, 12 వార్డుల ప్రజల ఆందోళన**

- ఇండ్ల వెనుక నిల్వ నీటితో తీవ్ర అసౌకర్యం
- పందుల సంచారం, కాలుష్యంతో ఆరోగ్య సమస్యల భయం
- డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్

గుమ్మడిదల, మార్చి 28 (సిరి న్యూస్):

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11, 12 వార్డులలో మురికినీటి సమస్య తీవ్రరూపం దాల్చి కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇండ్ల వెనుక భాగాల్లో మురికినీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి, ఉదయం సమయాల్లో దోమల బెడద అధికమై జీవనం దుర్భరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మురికినీటిలో పందులు తిరుగుతూ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నాయి. పందుల సంచారం వల్ల పరిశుభ్రత దెబ్బతింటోందని, చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కాలనీల్లో నిల్వవుతున్న మురికినీరు సమీపంలోని కుంటలోకి వెళ్తుండగా, కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ భూముల గుండా నీటిని అనియంత్రితంగా మళ్లించడం సమస్యను మరింత క్లిష్టం చేస్తోంది. ఎవరికి నచ్చిన విధంగా కాలువలను మలుపులు తిప్పడం వల్ల నీరు సరైన దారిలో పారక, తిరిగి కాలనీల్లోనే నిల్వవుతోందని ప్రజలు తెలిపారు.

**స్పందించి పరిస్థితిని పరిష్కరించండి**

ఈ పరిస్థితిపై స్పందించిన కాలనీవాసులు, 11వ వార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ మరియు 12వ వార్డు కౌన్సిలర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా శాశ్వత పరిష్కారంగా సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, మురికినీరు ఎక్కడా నిల్వ కాకుండా సరైన మార్గంలో వెళ్లేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా మురికినీటి ప్రవాహానికి ప్రత్యేక మార్గాన్ని కేటాయించి, అక్రమంగా కాలువలను మళ్లించే చర్యలను నియంత్రించాలని సూచిస్తున్నారు. కాలనీలో పరిశుభ్రతను కాపాడేందుకు పందుల సంచారాన్ని అరికట్టడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని, లేదంటే ప్రజల ఆరోగ్యం మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని కాలనీవాసులు వాపోతున్నారు.

29 Mar 2026 - Page 4
epaper.siridaily.com

వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాల ముప్పు అధికమవుతోంది. ఎండ తీవ్రతతో పాటు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉంది. అజాగ్రత్త వల్ల ఆస్తి నష్టమే కాకుండా ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలకు అడ్డుకట్ట

ప్రమాదపు అంచుల్లో కార్మికులు

## బుగ్గిపాలవుతున్న పరిశ్రమలు





సిరి న్యూస్ – గుమ్మడిదల

గుమ్మడిదల, జిన్నారం మండలాల పరిధిలోని పారిశ్రామిక వాడల్లో ప్రతి వేసవికాలంలో ఏదో ఒక పరిశ్రమలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోవడం సాధారణమైపోయింది. ప్రతి ఏడాది ఇలాంటి ఘటనల వల్ల భారీ ఆస్తి నష్టం కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవిస్తున్నా, కొందరు పరిశ్రమ యాజమాన్యాలు తగిన భద్రతా చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పరిశ్రమలు, గృహాలలో అగ్ని ప్రమాదాలకు ప్రధాన కారణాలు

- మండే స్వభావం గల రసాయనాల నిల్వ డబ్బాలు లీక్ కావడం
- విద్యుత్ పరికరాలను సక్రమంగా అమర్చకపోవడం
- చిన్నపిల్లలను వంటగదిలో నిర్లక్ష్యంగా వదిలేయడం
- మండే పదార్థాలు ఉన్న ప్రదేశాల్లో దీపాలు, కొవ్వొత్తులు వెలిగించడం
- మండుతున్న స్టవ్‌లో కిరోసిన్ లేదా గ్యాస్ నింపడం
- కాల్చిన సిగరెట్, అగ్గిపుల్లలను చెత్తబుట్టలో వేయడం

### నివారణ చర్యలు

- మండే పదార్థాలను తరచూ తనిఖీ చేయాలి
- పరిశ్రమల్లో తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగినప్పుడు నీటితో ఆర్పేందుకు ప్రయత్నించరాదు
- వంట సమయంలో వదులుగా ఉండే దుస్తులు ధరించకూడదు; సింథటిక్ దుస్తులు ప్రమాదకరం
- వంట పూర్తయ్యాక స్టవ్‌ను తప్పనిసరిగా ఆఫ్ చేయాలి
- అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి

### మంటల్లో చిక్కుకున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- గదిలో పొగలు నిండినప్పుడు ముక్కుకు తడి గుడ్డ పెట్టుకుని నేలపై పాకుతూ బయటకు రావాలి
- అగ్ని ప్రమాద సమయంలో లిఫ్ట్ వినియోగించరాదు
- ఒంటికి మంటలు అంటుకుంటే పరిగెత్తకుండా దుప్పటి లేదా టవల్‌తో కప్పుకుని నేలపై తొర్లాలి
- కాలిన గాయాలు, బొబ్బలు ఏర్పడితే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి

### జాతీయ భద్రత వారోత్సవాలు – పేరుకే పరిమితం?

ప్రతి సంవత్సరం పరిశ్రమల్లో జాతీయ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ, కార్మికుల భద్రతపై తగిన అవగాహన కల్పించడంలో లోపాలు ఉన్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన గేట్ల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయడం వరకు మాత్రమే కార్యక్రమాలు పరిమితమవుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం సంభవించినప్పుడు మాత్రమే కార్మికుల సమస్యలపై దృష్టి సారించి, అనంతరం నిర్లక్ష్యం ప్రదర్శించడం సాధారణంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ముందస్తు జాగ్రత్తలే కీలకమని, పరిశ్రమ యాజమాన్యాలు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



# రూ.104.94 కోట్ల బడ్జెట్

## ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన మున్సిపల్ కౌన్సిల్

- పట్టణంలో మౌళిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం
- మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు












**మెదక్ ప్రతినిధి, మార్చి30(సిరి న్యూస్)** జిల్లా కేంద్రమైన మెదక్ మున్సిపాలిటీకి 2026-27 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ రూ. 104 కోట్ల 94లక్షల 74 వేలు ఆమోదించారు. మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్ అధ్యక్షతన బడ్జెట్, సాధారణ మున్సిపల్ సమావేశం జరిగింది. ఖర్చులు వంద కోట్ల 4 లక్షల 73 వేలుగా నిర్ణయించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సుమారు 88.24 కోట్ల రూపాయలు అధికంగా నిధులు సమకూరుతాయన్న అంచనాలను రూపొందించారు. వివిధ గ్రాంటుల ద్వారా యూఐడీఎఫ్ 18.70 కింద కోట్లు, టీయూఎఫ్ఐడీసీ 37.50 కోట్లు, ఎల్డీఎఫ్ కింద రూ.29.10 కోట్లు, ఎస్ఎఫ్సి కింద రూ. 2.16 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా కోటి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల గ్రాంట్ల ద్వారా రూ.84 లక్షలు, ఎస్ఆర్ఎఫ్ ద్వారా రూ.20 లక్షలు ఈసారి సమకూరే అవకాశముందని బడ్జెట్లో పొందుపర్చారు. బడ్జెట్ లో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. అనంతరం సమావేశంలో కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ట్యాక్స్ పెంపు, రోడ్ల దుస్థితి, డ్రైనేజ్ వ్యవస్థలో లోపాలు, తాగునీటి సమస్యలు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలను సభ్యులు బట్టి ఉదయ్ కుమార్, మామిళ్ళ ఆంజనేయులు, జుబేర్ అహ్మద్, శృతి, సోహాయల్, లక్ష్మీ స్వరాగిణి, కొటాల లలిత, శంసున్నిసా బేగం తదితరులు ప్రస్తావించారు. చైర్పర్సన్ రాధిక స్పందిస్తూ కౌన్సిలర్లు సూచించిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని చైర్ పర్సన్ కానుగు రాధిక విజ్ఞప్తి చేశారు.

# ఉరితాడే దిక్కయ్యింది!

- కూతురు పెళ్లికి అప్పు పుట్టక తండ్రి ఆత్మహత్య
- పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం
- కన్నీరు మున్నీరైన కుటుంబం





**మెదక్ ప్రతినిధి, మార్చి30(సిరి న్యూస్)** మరి కొద్దీ రోజుల్లో ఆ ఇంట్లో పెళ్లి భాజాలు మోగేవి. కన్న కూతురుకు బంగారం లాంటి పెళ్లి సంబంధం కుదిరింది. ఏలాంటి కట్నకానుకలు ఇవ్వకున్నా పెళ్లి కి ఒప్పుకున్న వరుడు దొరికాడు. ఆ కుటుంబమంతా ఏంతో సంబరంగా పెళ్లి చేసే రోజులు దగ్గర పడ్డాయి. హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్ళికి ముందు పెద్దల పండగ చేయడం అనాదిగా వస్తోంది. అందరి ఇళ్లలో జరిగేలా తన ఇంట్లోనూ తన కూతురి పెళ్లి వైభవంగా చేసేందుకు ఆ తండ్రి తాపత్రయ పడ్డారు. ఇంతలోనే విధి వెక్కిరించింది. పెద్దల పండుగకు మేకను తీసుకొస్తానని ఇంట్లో చెప్పి తిరిగిరాని లోకానికి వెళ్ళాడు ఆ తండ్రి. మేకను తెచ్చేందుకే పైసలు పుట్టడం లేదు.. ఇంకా కూతురు పెళ్ళికి ఏలా పుడుతాయోనన్న ఆందోళన ఆ తండ్రిని ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించింది. ఒక్క క్షణం ఆలోచించకుండా కూతురు పెళ్లి చేయలేనేమోనని పాడుబడ్డ రైస్ మిల్లు లో మేకను తెచ్చేందుకు అంగడికి తీసుకెళ్లిన తాడుతో ఓ తండ్రి ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డారు. ఈ విషాద సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నార్సింగి గ్రామంలో చోటు చేసుకుంది.పాపన్నపేట మండలం నార్సింగి గ్రామానికి చెందిన ఫిరంగి నారాయణ గౌడ్(42) కల్లు వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు.అతనికి ముగ్గురు కూతుర్లు ఉండగా అందులో ఇద్దరు కవలలు .ఇటీవలే పెద్ద కూతురు పెళ్లి నిశ్చయం అయ్యింది.అందుకోసం ఇంట్లో ఆదివారం పెద్దలకు పండగ చేయాల్సి ఉంది.ఆలా తాను టేక్మాల్ అంగడి లో మేకను తెస్తానని చెప్పి శనివారం నారాయణగౌడు శనివారం ఇంట్లో నుండి తాడు తీసుకోని అంగడి బయలుదేరాడు.ఐతే పెళ్లి కుదిరాక జరిగే పెద్దల పండగ కోసం మేక తేవడానికి డబ్బులు లేక పలువురురిని అడిగాడు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంత ప్రయత్నించినా డబ్బులు దొరకకపోవడంతో సత్యనారాయణ తీవ్ర మనోవేదనకు గురయ్యారు. చిన్న కార్యక్రమానికే పైసలు పుట్టడం లేదు ఇక పెళ్లి ఎలాచేయగలన్న "బాధ" ఆ ఆడపిల్లల తండ్రిని కలిచివేసింది.ఇంట్లో పెద్దల పండగ కోసం మేకను తీసుకొస్తాడని ఇంటిల్లిపాది ఎదురు చూశారు. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై ఊరంతా వెతికారు.చిన్న పండగకే పైసలు పుట్టడం లేదు. ఇక కూతురు పెళ్లి ఏలా చేస్తానన్న ఆందోళన సత్యనారాయణ లో మొదలయింది. దింతో అయన డిప్రెషన్ లోకి వెళ్లి ఆదివారం ఉదయం సత్యనారాయణ "పరువు"కోసం ఉరి తాడుగా మార్చుకొని బాధను భరించలేక బరువైన గుండె భారాన్ని తట్టుకోలేక గ్రామ శివారులో ఉన్న పాడుబడ్డ రైస్ మిల్లు గోడల్లో తాను మేక కోసం అంగడికి తీసుకెళ్లిన తాడుతో ఉరేసుకొని బలవన్మరణం పొందాడు. అయితే సత్యనారాయణ గౌడ్ ఏడాది క్రితం తన భూమిని అమ్ముకోగా లక్షల రూపాయలు వచ్చినట్టు గ్రామస్తుల ద్వారా తెలిసింది. అందులో కొంత కల్లు వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టాడని, వ్యాపారంలో తీవ్రంగా నష్టం వచ్చినట్టు అతని సన్నిహితులు తెలిపారు.ఇందుకు తోడు భూమి అమ్మగా వచ్చిన డబ్బులు కొందరికి సహాయం చేసినా డబ్బులు తిరిగి రాలేదని అది కూడా ఆర్థికంగా నష్టపోవడానికి మరో కారణంగా తెలుస్తోంది. నమ్మి కొందరిని తన ఆత్మీయులుగా చేరదీసి అవసరానికి సహాయం చేసినా తన బిడ్డ పెళ్ళికి కనీసం చిల్లి గవ్వ కూడా ఎవ్వరు ఇవ్వకపోవడమే ఆత్మహత్యకు ప్రధాన కారణమని గ్రామస్తులు పేర్కొన్నారు.

### ఇలాంటి కష్టం పగోడికి కూడా రాకూడదు

ఇలాంటి కష్టం పగోడికి కూడా రాకూడదు అంటూ సత్యనారాయణ గౌడ్ అంత్యక్రియలు జరుగుతుండగా గ్రామస్తులంతా కన్నీరుమున్నీరయ్యారు. ఇక కుటింబికుల రోదనలు చూస్తే కన్నీళ్లు రానీవారెవరు లేరు. పెళ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో చావు బాజాలు మొగడం తో కుటుంబామంతా శోక సముద్రం లో మునిగిపోయింది. వారి కన్నీళను చూసినా వారంతా కంటతడి పెట్టారు. ఇలాంటి కష్టం పగోడికి కూడా రావద్దంటూ గ్రామస్తులు పెట్టిన రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సదాశివపేట

# గిర్దావర్ సస్పెన్షన్

- అక్రమ ముటేషన్ చేశారని ఆరోపణ
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి మార్చి 30 (సిరి న్యూస్):** రెవెన్యూ నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా ఓ వ్యక్తికి అనుకూలంగా భూమి ముటేషన్ చేయడంలో సహకరించినందుకు సంగారెడ్డి జిల్లా సదాశివపేట గిర్దవర్ గంగాధర్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సస్పె న్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సదాశివపేట మండలం నందికంది గ్రామంలో 298/ఎ సర్వే నంబరులో 9.13 ఎకరాల భూమిని అక్రమంగా ముటేషన్ చేయించారన్న ఆరోపణ మీద విచారణ చేపట్టారు. విచారణలో గిర్దావర్ గంగాధర్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించాలని తేలింది. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ అతన్ని వి ధుల నుండి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా హెడ్ క్వార్టర్ ను విడిచి వెళ్ళవద్దని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# రామాయంపేటను నియోజకవర్గం చేయాలి

- సమిష్టిగా కృషి చేస్తే సాధ్యమవుతుంది
- రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా
- భారీ ర్యాలీ..
- తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత

**రామాయంపేట, మార్చి 30 (సిరి న్యూస్)** రామాయంపేటను తిరిగి అసెంబ్లీ నియోజకవర్గంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజే





శారు. ఈ సందర్భంగా రామాయంపేట, నిజాంపేట మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివచ్చారు. రామాయంపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీగా బయలుదేరి మెదక్ చౌరస్తా మీదుగా తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మార్గమధ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేషారు.

### సమిష్టి కృషితోనే సాధ్యం: మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు మాట్లాడుతూ.. రామాయంపేటకు ఘనమైన రాజకీయ చరిత్ర ఉందని గుర్తుచేశారు. గతంలో ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన అంజయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని, అప్పట్లో ఇది కీలక నియోజకవర్గంగా ఉండేదని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తూ కొన్ని



కారణాల వల్ల నియోజకవర్గ హోదాను కోల్పోయామని, దానిని తిరిగి సాధించుకోవడానికి అందరూ సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుల మద్దతు సంపూర్ణంగా ఉందని ఆమె తెలిపారు.

### డీలిమిటేషనే సరైన అవకాశం : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి


రామాయంపేట మాజీ ఏఎంసీ చైర్మన్ సరాపు యాదగిరి మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యం వల్లే రామాయంపేట నియోజకవర్గ హోదాను కోల్పోవాల్సి వచ్చిందని విమర్శించారు. ప్రస్తుత డీలిమిటేషన్ ప్రక్రియలో నియోజకవర్గ ఏర్పాటుకు సానుకూల వాతావరణం ఉందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రామాయంపేట అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గం కావడం అనివార్యమని, రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ నవనీత గణేష్, కౌన్సిలర్ లు రవి నాయక్, బైరం స్వప్న కుమార్, డా కి శ్యామల స్వామి, గజవాడ నాగరాజు గుప్తా, దేవుని రంజిత్, పుట్టిసందీప్, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పిఎస్ రంగ రాజా కిషన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల స్వామి, చింతల యాదగిరి, వెంకు గారి శ్రీధర్ రెడ్డి,దేమే యాదగిరి, ఇసుక ప్రకాష్, కంభంపాటి విప్లవ కుమార్, ఎనిశెట్టి అశోక్ గుప్తా, యాద నాగరాజు, ముత్యం రెడ్డి,నిజాంపేట మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు భాను, కల్వకుంట చింతల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, పంజా మహేందర్, నసీరుద్దీన్ తో పాటు రెండు మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు , కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ముదురుతున్న భూ కబ్జా వ్యవహారం

- ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం ఆరోపణలు
- సెక్రటరీ సంతకాలు ఫోర్జరీ చేసి డాక్యుమెంట్లు సృష్టించారన్న సర్పంచ్
- అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ విమర్శలు
- వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

**సంగారెడ్డి, మార్చి 30 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా కంది మండలం బేగంపేట్ గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది. గ్రామ సర్పంచ్ జంగారి ఉమా సాయిగౌడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, వాటర్ ట్యాంక్ సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. సర్పంచ్ వివరాల ప్రకారం.. గ్రామానికి కీలకమైన వాటర్ ట్యాంక్ ప్రభుత్వ భూమిలో ఉండగా, దాని పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కొందరు వ్యక్తులు సెక్రటరీ సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేసుకుని ఇంటి నిర్మాణం ప్రారంభించారు. ఈ విషయంపై 2022 ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ అంశంపై 2023 సంవత్సరం నుంచి పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా మార్చి 2వ తేదీన ఇచ్చిన ఫిర్యాదుపై విచారణకు ఆదేశాలు జారీ కావడంతో ఎంపీవో స్థలాన్ని పరిశీలించి అక్రమం జరిగినట్లు గుర్తించినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఎంపీవో అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని కూడా తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం కూడా నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫోర్జరీ ద్వారా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని సర్పంచ్ జంగారి ఉమా సాయిగౌడ్ జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.



గ్రామ పంచాయతి కార్యాలయము - బేగంపేట్ గ్రామం
మండలం కంది, జిల్లా సంగారెడ్డి, తెలంగాణ
సర్పంచ్ :
జంగారి ఉమా-సాయి గౌడ్
Cell : 98493 76268
లేఖ సంఖ్య :
తేది: 30-03-2026

శ్రీయుత గా॥ జిల్లా కలెక్టర్,
సంగారెడ్డి జిల్లా గారికి.

విషయం: కంది మండలం, బేగంపేట్ గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలమును కబ్జా చేస్తున్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కావడం గురించి విన్నపము.

ఆర్యా,

పై విషయమును పురస్కరించుకొని తమరికి విన్నవించునది ఏమనగా నేను అనగా జంగారి ఉమా సాయిగౌడ్, సర్పంచ్, బేగంపేట్ గ్రామ పంచాయతీ, కంది మండలం, సంగారెడ్డి జిల్లా. విషయం ఏమనగా మా గ్రామ పంచాయతీలో ప్రజలకు ఉపయోగపడే వాటర్ ట్యాంక్ కలదు. అట్టి వాటర్ ట్యాంక్ ప్రభుత్వ స్థలంలో యున్నది. ఇట్టి ట్యాంక్ పక్కన ఖాళీ స్థలం కలదు. గ్రామస్తుడు ఈదులకంటి పుష్పమ్మ భర్త శ్రీనివాస్ గౌడ్ మరియు ఈదులకంటి శ్రీనివాస్ గౌడ్ తండ్రి పెంటా గౌడ్ గార్లు సెక్రెటరీ యొక్క ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్ సృష్టించి ప్రభుత్వ స్థలమును కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టినాడు. గతంలో గ్రామం ఇట్టి విషయంపై గ్రామ సెక్రెటరీకి దరఖాస్తు చేసి ఉన్నాము. అపుడు ఇట్టి ట్యాంక్ స్థలం వాటర్ ట్యాంక్ చెందినది తేది: 14-02-2022నాడు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి యున్నారు. మరియు తేది: 27-03-2023 రోజున జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసి యున్నాము. తేది: 23-10-2024, తేది: 03-02-2025, తేది: 03-02-2025నాడు మాజీ సర్పంచ్ మరియు ప్రజలు జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసి యున్నాము. పై అధికారులు స్పందించకపోవడంతో ఇట్టి స్థలంలో నిర్మాణం చేస్తున్నారు. తేది: 02-03-2026 నాడు ఇచ్చిన దరఖాస్తుపై తమరు విచారణ చేయమని ఎండార్స్ చేసినారు. ఎం.పి.ఓ. కంది మండలం గారు వచ్చి విచారణ చేసినారు. అక్రమం అని తెలిసినా రాజకీయ వత్తిళ్లకు లొంగి స్థలాన్ని స్వాధీనం చేసుకోలేకపోతున్నారు. నిర్మాణం జరుగుచున్నది.

కావున తమరికి విన్నవించునది ఏమనగా మాపై దయతలంచి ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్ సృష్టించి, ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, అట్టి అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడగలరని తమరికి విన్నవించుచున్నాను.

వార్డు సభ్యుల సంతకాలు:
2. E Santhosha
3.
4.
5.
ఉప సర్పంచ్
UPA-SARPANCH
Gram Panchayat Begumpet
Mdl: Kandi, Dist. Sangareddy
ఇట్లు,
తమ విధేయురాలు,
జంగారి ఉమా సాయిగౌడ్,
సర్పంచ్, బేగంపేట్ గ్రామ
SARPANCH
Gram Panchayat Begumpet
Mdl: Kandi, Dist. Sangareddy
PV-52
30/3/26







# రెవెన్యూ అధికారుల మెరుపు దాడులు

- రెండు ఇసుక లారీలు, రేషన్ బియ్యం వాహనం సీజ్

**రామాయంపేట, మార్చి 30 (సిరి న్యూస్)** అక్రమార్కుల ఆటకట్టించేందుకు రామాయంపేట రెవెన్యూ అధికారులు సోమవారం రాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలతో పాటు, అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తున్న వాహనాన్ని అధికారులు చాకచక్యంగా పట్టుకొని సీజ్ చేశారు.రాత్రి సమయాల్లో అక్రమ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయన్న పక్కా సమాచారంతో తహసిల్దార్ రజనీకుమారి నేతృత్వంలో రెవెన్యూ బృందం రంగంలోకి దిగింది. సోమవారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో తహసిల్దార్ రజని కుమారి ఆదేశాలతో, ఆర్.ఐలు గౌస్, గోపి ఇతర రెవెన్యూ సిబ్బంది రహస్యంగా నిఘా పెట్టారు. ఈ క్రమంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను, అలాగే పేదల బియ్యాన్ని నల్లబజారుకు తరలిస్తున్న మరో వాహనాన్ని అధికారులు అడ్డుకొని స్వాధీనం చేసుకున్నారు.

### అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు – తహసీల్దార్ రజని కుమార్

అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రామయంపేట తహసీల్దార్ రజనీకుమారి అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ వ్యాపారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. పట్టుబడిన వాహనాలపై తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఆమె తెలిపారు. చాకచక్యంగా వలపన్ని అక్రమ రవాణాను అడ్డుకున్న రెవెన్యూ సిబ్బందిని స్థానికులు అభినందిస్తున్నారు.








# పార్టీ జంప్ ప్రభావం!

## పటాన్‌చెరులో అధికారుల బదిలీలకు రంగం సిద్ధం?

- సీఎం దృష్టికి చేరిన వ్యవహారం
- పరిపాలనలో తటస్థతపై తీవ్ర అనుమానాలు

## మహిపాల్ రెడ్డి అనుకూల అధికారులపై వేటు?

**రామచంద్రాపురం, మార్చి 30(సిరి న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గంలో అధికారుల బదిలీల అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వ్యవహారం నేపథ్యంలో నియోజకవర్గంలో పనిచేస్తున్న కొందరు అధికారులపై ప్రభుత్వం వేటు వేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. గతంలో బిఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన మహిపాల్ రెడ్డి, తనపై వచ్చిన ఆరోపణల మధ్య కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కాంగ్రెస్‌లో చేరిన వెంటనే తనకు అనుకూలంగా ఉన్న అధికారులను నియోజకవర్గానికి తీసుకువచ్చారనే ఆరోపణలు అప్పట్లో బలంగా వినిపించాయి. అయితే తాజాగా మళ్లీ బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతూ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఈ పరిణామాలు ముఖ్యమంత్రి దృష్టికి చేరినట్లు సమాచారం. పరిపాలనలో తటస్థత పాటించలేదనే అభిప్రాయం వ్యక్తమైనట్లు తెలుస్తోంది. దీంతో పటాన్‌చెరు నియోజకవర్గంలో పనిచేస్తున్న కొందరు కీలక అధికారులను బదిలీ చేసే దిశగా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకునే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. త్వరలోనే బదిలీలపై అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఈ పరిణామాలు పటాన్‌చెరు రాజకీయాల్లో మరింత వేడి రాజేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.






## అక్రమార్కులకు హరీష్ రావు మద్దతు దురదృష్టకరం

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అవినీతి ఆరోపణలపై స్పందించకుండా ఎమ్మెల్యేకు మద్దతు పలకడం దురదృష్టకరమని విమర్శించారు. అసెంబ్లీలో మైనింగ్ చర్చ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డి వందల కోట్ల అవినీతిని చిన్న తప్పుగా పేర్కొనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హరీష్ రావుకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే సీబీసీఐడీ లేదా సిట్ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు అండగా నిలిచే వారందరిపై ప్రజలు తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు శశిధర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, చంద్రారెడ్డి, రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిపాల్ రెడ్డి అక్రమాలపై సిట్ వేయాలి

- పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్
- వందల కోట్ల అక్రమ మైనింగ్ ఆరోపణలు
- కోట్ల అవినీతిని చిన్న తప్పుగా చూపడం దారుణం
- భూ కబ్జాలు, క్రషర్ మాఫియాపై ఘాటు విమర్శలు
- ఎమ్మెల్యే ఆస్తులపై సమగ్ర విచారణ డిమాండ్



**రామచంద్రాపురం, మార్చి 30( సిరి న్యూస్ ):** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి అక్రమాలపై వెంటనే సిట్ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం రామచంద్రాపురం అశోక్ నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఘాటుగా విమర్శలు గుప్పించారు. నియోజకవర్గంలో అక్రమ మైనింగ్, భూ కబ్జాలు, క్రషర్ మాఫియా ద్వారా వేల కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అనుచరుల పేర్లతో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించి ప్రజల భూములను కబ్జా చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు వస్తున్నా అధికారులు మౌనం వహించడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఖాజీపల్లి, కుత్బుల్లాపూర్ సరిహద్దులు, ఇంద్రేశం, పోచారం, పాటి గ్రామాల్లో భూ కబ్జాలు జరిగాయని పేర్కొన్నారు. రైతులకు పాసుపుస్తకాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేశారని, అభివృద్ధి పనుల నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. 2014లో ఎమ్మెల్యే ఆస్తులు ఎంత, ప్రస్తుతం ఎంత అన్నదానిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిగితే అసలు నిజాలు బయటపడతాయని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారిని జైలుకు పంపే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.




# పండుగలా పొన్న రాజేందర్ రెడ్డి బర్త్ డే

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు
- రక్తదానం చేసి సామాజిక బాధ్యత చాటుకున్న వైనం
- మీ అభిమానానికి కృతజ్ఞతలు: పొన్న రాజేందర్ రెడ్డి
- అభిమానులందరి శుభాకాంక్షలతో ఘనంగా ముగింపు

**సంగారెడ్డి, మార్చి 30 (సిరి న్యూస్):** సంగారెడ్డి మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు సామాజిక బాధ్యతను చాటుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ వ్యక్తిగతంగా పాల్గొని రక్తదాన కార్యక్రమానికి హితవు చెప్పడం వలన, స్థానికులలో మంచి సందేశం వ్యాపించింది. జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, స్థానికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పోతిరెడ్డిపల్లి ప్రాంతంలో పీఆర్‌ఆర్ యువ సేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం బృందావనం కాలనీ లోని దువ హాస్పిటల్ వద్ద కేక్ కట్ చేసి, ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా నిరంతరం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పీఆర్‌ఆర్ యువ సేన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ దశరాధ్ రెడ్డి పాల్గొని పొన్న రాజేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మీ అభిమానానికి కృతజ్ఞతలు: పొన్న

ఈ సందర్భంగా పొన్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అభిమానుల ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా యువకులు ప్రతి కార్యక్రమంలో నాకు అండగా నిలిచారని.. వారి సహకారం లేకపోతే ఈ స్థాయికి చేరుకునే అవకాశం ఉండేది లేదన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో..

పొన్న రాజేందర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని, వార్డులోని సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తూ ప్రజలకు చేరువగా ఉండడం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ప్రజలతో కలివిడిగా ఉండే నాయకత్వమే ఆయనకు ఈ స్థాయి పేరు తెచ్చిందని అభిమానులు చెబుతున్నారు. కౌన్సిలర్ జన్మదిన వేడుకలను ఉత్సవాలుగా కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించడం విశేషమని స్థానికులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, కిష్టారెడ్డి, రాజమలరెడ్డి, మోహన్, అశోక్, దామోదర్, అజ్గర్, గిరి, ఇంతియాజ్, దేవేందర్, మహేష్, సందీప్, శ్రీనివాస్, సతీష్, ప్రకాష్, సంతోష్ రెడ్డి, అశోక్, మధు, నరేష్, దస్తగిరి, నిఖిల్, వరుణ్, శేఖర్, కిరణ్, నరసింహారెడ్డి, కొమురయ్య సహా పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.







# పంటలు ఎండకుండా రైతులను ఆదుకోవాలి

- **సింగూర్ నుంచి ఘనపూర్ కు 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలి**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్ రెడ్డి**
- **పాపన్నపేట మండలం లో పంట పొలాల పరిశీలన**

**మెదక్ ప్రతినిధి, మార్చి30(సిరి న్యూస్)** సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ రాయకట్టకు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాపన్నపేట మండలం చిత్రియాల గ్రామ శివారులో పంటపొలాలను పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసి రెండు పంటలు పండించే అవకాశం కల్పించారని తెలిపారు. ఘనపూర్ ఆయకట్ట పరిధిలో ఎఫ్ఎం, ఎఫ్ఎన్ కాలువల ద్వారా మూడు మండలాలకు సాగునీరు అందుతూ రైతులు పుష్కలంగా పంటలు పండించుకునేవారని చెప్పారు. పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నదని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ఈ సీజన్‌లో సింగూర్ నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు. రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించకపోవడం, నష్టపరిహారం ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నర్సాపురం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. పంటలు పొట్టదశలో ఉన్నందున వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు వీరి వెంట చిత్రియల్ సర్పంచ్ సురేష్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కొత్తపల్లి జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, బధ్రి.మల్లేశం శ్రీనాథ్ రావు, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

- **జి ప్లస్ త్రీ భవనంలో షార్ట్ సర్క్యూట్ 60 మంది సురక్షితం**
- **క్షణాల్లో వ్యాపించిన మంటలు పెద్ద ప్రమాదం తప్పింది**

# ప్యానెల్ బోర్డు లోపం
# నాలుగు బైకులు దగ్ధం



**బొల్లారం మార్చి 30 ( సిరి న్యూస్)** ఐడిఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో అర్ధరాత్రి ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉమా మహేశ్వరరావుకు చెందిన జి ప్లస్ త్రీ భవనంలో 16 పోర్షన్లలో సుమారుగా 16 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.ఆదివారం అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో భవనంలోని విద్యుత్ ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం.మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో అపార్ట్మెంట్లో నివసిస్తున్న వారు భయాందోళనకు గురయ్యారు.(మొత్తం 16 పోర్షన్లలో సుమారు 60 మంది కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. ప్రమాదాన్ని గుర్తించిన నివాసితులు అప్రమత్తంగా వెంటనే బ్యాక్ గేట్ నుండి పరుగులు తీశారు. స్థానికులు సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో అందరూ సురక్షితంగా బయట




పడ్డారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు, గాయాలు కూడా సంభవించలేదు అని పోలీసులు తెలిపారు.అక్కడే గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న నాలుగు బైకులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. విద్యుత్ ప్యానెల్ బోర్డులో లోపాలపై అధికారులు విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రైతుల అభివృద్ధి కోసం సొసైటీలు నిరంతరం కృషి




**వెల్దుర్తి మార్చ్ 30,(సిరి న్యూస్):** రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు ఎంతో కృషి చేస్తాయి అని సహకార సంఘం ఇన్చార్జి యాకుబ్ అలీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో సహకార సంఘం ఇన్చార్జి యాకూ అలీ అధ్యక్షతన సహకార సంఘ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాకుబు అలీ మాట్లాడారు. వెల్దుర్తి పిఎసిఎస్ వార్షిక మహాజన సభ సహకార సంఘ సభ్యుల ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటివరకు సహకార సంఘం ఆధ్వర్యంలో 47 సార్లు పాలకవర్గ వార్షిక మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. రెండోసారి సంఘం పాలన వ్యవహారాల్లో పాల్గొని సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. పిఎసిఎస్ సీఈవో అశోక్ కుమార్ మాట్లాడారు. సంఘంలో 438 మంది సభ్యులకు 11 కోట్ల 7 లక్షల స్వల్పకారిక రుణాలు, 18 మందికి ఒక కోటి 37 లక్షల దీని యొక్క దీర్ఘకాలిక రుణాలు ఇచ్చినట్లు సంఘ సభ్యులకు చదివి వినిపించారు. సంఘం ద్వారా వివిధ కంపెనీలతో మాట్లాడి ఎరువులను దిగుమతి చేసుకొని రైతులకు ఎరువులతో పాటు విత్తనాలను అందించడం జరిగిందన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో 18 కొనుగోలు ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేసి 6540 మంది రైతుల నుండి 31, 13, 751, 60 క్వింటల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించడం కూడా జరిగిందన్నారు. తాజా మాజీ చైర్మన్ తిరుమల అనంతరెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన పదవి కాలంలో నాబార్డ్ ద్వారా కొన్ని కేంద్రాల వద్ద గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. అవి మంజూరు అయ్యాయని త్వరలో పనులను ప్రారంభించి రైతులకు అందుబాటులోనికి తీసుకురావాలని పాలకవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## పరిశ్రమలలో అగ్ని ప్రమాదల నివారణకు చర్యలు చేపట్టాలి

- ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ మార్చి,30(సిరిన్యూస్)** వేసవికాలం పరిశ్రమలలో అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావును, పరిశ్రమల అధికారులకు సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖల అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. జిల్లాస్థాయి రాయితీలను మంజూరు చేయడం జరిగిందన్నారు.వేసవి కాలంలో పరిశ్రమలు ఎటువంటి అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కర్మాగార శాఖ అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో అమలు కావాలని మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాలు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కర్మగారా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగంపేట రైతు వేదికలో పంట మార్పిడి పై అవగాహన సదస్సు



**కొల్చారం మార్చి 30 ,(సిరి న్యూస్)** మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట్ రైతువేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (TRVK) జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త మరియు కే.రాహుల్ విశ్వకర్మ ఆధ్వర్యంలో పంట మార్పిడి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ . పంట మార్పిడి (Crop Rotation) అంటే ఒకే పొలంలో ప్రతి ఏటా లేదా ప్రతి సీజన్‌లో ఒకే పంటను కాకుండా, వేర్వేరు రకాల పంటలను వరుస క్రమంలో పండించే విధానం. ఇది వ్యవసాయంలో నేల సారాన్ని పెంచడానికి మరియు తెగుళ్లను తగ్గించడానికి ఉపయోగించే సాంప్రదాయ పద్ధతి. పంట మార్పిడి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు ప్రయోజనాలు ఏమనగా నేల సారాన్ని పెంచడం, ఒకే రకమైన పంటను మళ్లీ మళ్లీ వేస్తే నేలలోని పోషకాలు తగ్గిపోతాయి. పంట మార్పిడి వల్ల నేల సారవంతమవుతుంది, దిగుబడి పెరుగుతుంది మరియు నత్రజని స్థిరీకరణ అనగా మొక్కజొన్న వంటి పంటలు వేసిన తర్వాత, పప్పుధాన్యాల (పెసర, మినుము, వేరుశనగ) పంటలను వేయడం ద్వారా నేలలోని నత్రజని (Nitrogen) తిరిగి సమకూరుతుంది.తెగుళ్లు, కీటకాల నియంత్రణ జరుగుతుంది.

# తైబజార్ వేలం రూ.33.12 లక్షలు



**నర్సాపూర్ మార్చి 30 (సిరి న్యూస్)** నర్సాపూర్ పట్టణంలో కూరగాయల మార్కెట్ సంబంధించిన తైబజార్ వేలం పాట సోమవారము పురపాలక సంఘంలో జరిగింది. 2026-27 ఆర్థిక సంవత్సరం గాను తైబజార్ బహిరంగ వేలం పాటలలో కోల సందీప్ అత్యధికంగా రూ.33.12 లక్షలు దక్కించుకున్నారు పశువుల సంత వేలంపాట నిర్ణీత ధర రానందున వాయిదా వేశారు. తిరిగి వేలంపాట నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి అన్నారు మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ ,కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు



# విద్యుత్ తీగలకు తగిలిన చెట్ల కొమ్మలు

## అప్రమత్తం కానీ ట్రాన్స్ కో అధికారులు

**గుమ్మడిదల, మార్చి 30 (సిరి న్యూస్):** పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్ తీగలకు చెట్టుకొమ్మ అని ప్రమాద భరితంగా మారింది. కానుకుంట రోడ్డుపై మల్లికార్జున రైస్ మిల్ ఎదుట విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగులుతూ ప్రమాదకర పరిస్థితి నెలకొంది. గాలి వచ్చినప్పుడు వర్షాల సమయంలో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడుతూ ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశ ముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో పాటు కరెంటు షాక్ ప్రమాదం ఉందని ప్రజలు భయపడుతున్నారు. ఈ పరిస్థితి రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రోడ్డుపై రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఈ సమస్య మరింత ఆందోళన కలిగిస్తోంది. ట్రాన్స్‌కో అధికారులను వెంటనే స్పందించి విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు. పెద్ద ప్రమాదం జరగకముందే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**శివంపేట మార్చ్ 30 (సిరి న్యూస్ )** శివంపేట మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంప్ ఏర్పాటు నిర్వహించారు. ఈ క్యాంప్ ఏర్పాటు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్ ప్రారంభించారు. వివిధ వివిధ రకాల స్పెషలిస్టులు రావడం జరిగిందని శివంపేట ప్రభుత్వ వైద్యాధికారి సాయి సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రచయిత టేకులపల్లి గోపాల్ రెడ్డి జీవితం స్ఫూర్తి దాయకం

**సిద్దిపేట, మార్చి 30 (సిరి న్యూస్)** సిద్దిపేట డిగ్రీ కళాశాల రిటైర్డ్ లెక్చరర్, రచయిత టేకులపల్లి గోపాల్ రెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకం అని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు. ఇటీవల మృతి చెందిన రచయిత, సామాజిక చింతనాపరుడు టేకులపల్లి గోపాల్ రెడ్డి స్మృతి సభ సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సోమవారం మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగింది.

.సమావేశం లో TJAC చైర్మన్, సిద్దిపేట డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి. పాపయ్య, ప్రముఖ రచయిత కె. అంజయ్య, TPTF రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జి. తిరుతిరెడ్డి, మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, మరసం పూర్వ అధ్యక్షులు తోట అశోక్, గజ్వేల్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గంభీర్రావు పేట యాదగిరి, తెలంగాణ వికాస సమితి అధ్యక్షులువ నందిని భగవాన్ రెడ్డి, వేణు, మహేందర్ తదితరులు పాల్గొని మాట్లాడారు..గోపాల్ రెడ్డి బాల్యంనుండి మొదలుకొని చివరి దశ వరకు ఎన్నో సవాళ్ళను, ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడ్డ గొప్ప వ్యక్తి అని అభిప్రాయ పడ్డారు..

చిన్నతనంలో జరిగిన ఒక ప్రమాదం వల్ల సరైన వైద్యం అందక చూపు కోల్పోయిన గోపాల్ రెడ్డి బ్రెయిలీ లిపిలో పట్టుదలతో ఉన్నత విద్యను పూర్తి చేసి జూనియర్ కళాశాల లెక్చరర్ గా,డిగ్రీ కళాశాల లెక్చరర్ గా పనిచేసి ఎంతో మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన అధ్యాపకుడని తెలిపారు.. మాటతోనే మనిషిని గుర్తుపట్టే గొప్ప జ్ఞానం కలిగిన గోపాల్ రెడ్డి అని తెలిపారు.. ఆయన సిద్దిపేట లో పనిచేసిన కాలం లో.. మెదక్ వెళ్లిన తరువాత కూడా మంజీరా రచయితల సంఘం తో సుమారు 40 సంవత్సరాలు కలిసి నడిచిన గొప్ప మానవతా వాది, సామాజిక చింతనా పరుడు గోపాల్ రెడ్డి అని అన్నారు.

ఉద్యోగ విరమణ తరువాత మెదక్ సమీపంలో తన స్వగ్రామం లో స్థిరపడ్డ గోపాల్ రెడ్డి తన జీవిత చరిత్ర నే ప్రధాన అంశం గా " జీవన స్రవంతి " అనే గొప్ప నవలను రాశాడని అన్నారు. మూడు బాగాలుగా రాసిన ఆ నవల రెండు భాగాలు ఆవిష్కరణ అయ్యాయని మరో భాగం రచన పూర్తి అయ్యి ఆవిష్కరణ కు సిద్ధం అయ్యిందని అలాంటి తరుణంలో ఆయన మరణించడం బాధాకరమని అన్నారు.. ఆయన రాసిన " జీవన స్రవంతి " నవల సాహిత్య ప్రపంచం లో గొప్ప రచనగా నిలిచిపోయిందని.. ఆనవల కేవలం వ్యక్తిగత జీవిత చరిత్ర మాత్రమే కాదని ఒక 50 ఏండ్ల సామాజిక పరిణామాలను ఆనవలలో నిక్షిప్తం చేశాడని తెలిపారు.. ప్రపంచ సాహిత్యం లో అంధులు రాసిన సాహిత్యం చాలా తక్కువ అని అందులో గోపాల్రెడ్డి సార్ రాసిన నవల ఒకటని అభిప్రాయ పడ్డారు.. తన మనో నేత్రం తో సమాజాన్ని చదివి సాహిత్యం అందించిన గొప్ప ప్రేమ మూర్తి గోపాల్ రెడ్డి అని ఆయన మరణం సమాజానికి, సాహిత్యనికి తీరని లోటు అని మంజీరా రచయితల సంఘం అభిప్రాయ పడింది..

# బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల శిక్ష

- **సిబ్బందిని అభినంధించిన ఎస్పీ.డి.వి.శ్రీనివాస రావు**




**తూప్రాన్ మార్చ్ 30 సిరి న్యూస్** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు సంవత్సరాల బాలికపై గణిత ఉపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు సోమవారం రోజు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు ఈ ఘటనపై 2023 డిసెంబర్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి తూప్రాన్ ఎస్ఐ శివానందం కేసు నమోదు చేశారు విచారణాధికారిగా వ్యవహరించిన తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో చార్జ్షీట్ దాఖలు చేశారు కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించగా భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత బాధిత బాలికకు మానసిక ధైర్యాన్ని విచారణ సమయంలో బాధితురాలికి సాక్షులకు పూర్తి సహాయం అందించారు పబ్లిక్ ప్రాసిక్యూటర్కు వాదనలు సాక్షులు పరీక్షలోసహకారం అందించారు సమర్పించిన సాక్ష్యాలను పరిశీలించిన మెదక్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావళి నిందితుడు కోకిల కోమల్ అనురూప అనలంకర్కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరీఛరాని జిల్లా ఎస్పీ తెలిపారు జరిమానాగా విధించిన మొత్తాన్ని బాధిత బాలికకు పరిహారంగా అందజేయాలని కోర్టు ఆదేశించినట్లు తెలిపారు ఈ కేసు దర్యాప్తులో తూప్రాన్ ఎస్ఐ గంగారాజు జిల్లా లైజనింగ్ ఆఫీసర్ బి.విఠల్ పీసీలు జి. కృష్ణ రవీందర్ గౌడ్ సీడీఓ నాగరాజు తదితరులు సమన్వయంతో పనిచేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు మహిళలు చిన్నారుల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు..

## శివంపేట తై బజార్ వేలంపాట
# నాలుగు లక్షల పదిహేను వేలు

- వేలం పాటలో తై బజార్ దక్కించుకున్న వంజరి శ్యామ్



**శివంపేట మార్చ్ 30 ( సిరి న్యూస్)** మండల కేంద్రమైన శివంపేట గ్రామపంచాయతీకి సంబంధించిన తై బజార్ టెండర్ వేలంపాట సోమవారం శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగింది. శివంపేట మండల ఎం పి ఓ తిరుపతిరెడ్డి, గ్రామ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో వేలంపాట కొనసాగింది. 2026-27 సంవత్సరానికి సంబంధించిన తైబజార్ టెండర్ వేలంను శివంపేట గ్రామానికి చెందిన వంజరి శ్యామ్ 4 లక్షల 15 వేలకు వేలం పాటలో తె బజార్ ను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మంజరి శ్యామ్ మాట్లాడుతూ వేలంపాటలో నాకు తె బజార్ రావడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువా తో సన్మానించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతి తప్పనిసరి



**వెల్దుర్తి, మార్చు 30( సిరి న్యూస్):** మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం లోని పలు గ్రామాలలో గతంలో మాదిరిగా అనుమతి లేనిది ఇసుకను తీసుకెళ్ల కూడదని నేటి నుండి ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైనటువంటి ఇసుకను ఆన్లైన్ ద్వారా అనుమతులు పొందాలని పలు గ్రామాల సర్పంచ్లకు పంచాయతీ కార్యదర్శులకు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు గ్రామాల సర్పంచులకు, సెక్రటరీలకు ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ చారి పలు సూచనలను ఇచ్చారు. ఆన్లైన్ ద్వారా కాకుండా ఇష్టం వచ్చినట్లుగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఒక ధర, ప్రైవేట్ గా కట్టుకునే వారి ఇండ్లకు ఒక ధర ఉంటుందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుకను తరలించేందుకు ప్రయత్నించిన వారిపై ట్రాక్టర్ తో పాటు యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఆర్ ఐ నర్సింగ్ యాదవుల తో పాటు పలు శాఖల అధికారులు ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# ధర నిర్ణయం లేకుండా భూసేకరణ తగదు

- ప్రతి రైతు కుటుంబానికి ఉద్యోగం కేటాయించాలి
- గ్రామ అభివృద్ధికి 20 ఎకరాలు కేటాయించాలి

**కొండాపూర్ మార్చి 30 (సిరి న్యూస్):** రైతులకు ధర నిర్ణయం లేకుండానే సెండ్ భూమిని సర్వే చేసి భూ సేకరణ చేయడం అన్యాయమని మునిదేవుని పల్లి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఆర్డిఓ రాజేందర్ కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని వినతిని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మునిదేవునిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 92 లో 294, 17 ఎకరాల అసైన్డ్ భూమిని పరిశ్రమల ఏర్పాటుకు సర్వే చేసి భూ సేకరణ చేపట్టారు. కానీ రైతులకు ఎకరా ధర ఎంత అని కేటాయించకుండా ప్రభుత్వము 2/638/2025 జీవోను విడుదల చేసింది. తాత ముత్తాతల నాటి నుంచి సాగు చేస్తున్న రైతులు భూమినికి పరిహారంపై స్పష్టత లేకపోవడంపై జీవన జీవనాధారాన్ని కోల్పోతామన్న ఆందోళన చెందుతున్నారు. ప్రతి రైతు కుటుంబానికి పర్మనెంట్ ఉద్యోగం, 200 గజాల ప్లాటు ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామ అవసరాలకు, అభివృద్ధికి, నూతన భవనాలకు 20 ఎకరాలను కేటాయించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ వినతిలో మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్బీసీ అమలులో నిర్లక్ష్యం

- అర్హులకు చేరని పథకం ప్రయోజనాలు
- జిల్లాలో కేవలం 15 మందికే లబ్ధి
- అధికారులకు వినతులు చేసినా ఫలితం శూన్యం
- ఆర్థిక సంక్షోభంలో బాధిత కుటుంబాలు
- రాష్ట్ర కమిటీ సభ్యుడు బి. కొండల్ రెడ్డి

**సంగారెడ్డి, మార్చి 30 (సిరి న్యూస్):** సంగారెడి జిల్లాలో నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ అమలు తీవ్రంగా నిర్లక్ష్యానికి గురవుతోందని రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు బి. కొండల్ రెడ్డి, జిల్లా నాయకురాలు ఆర్. లక్ష్మి, దక్కన్ డెవలప్మెంట్ సొసైటీకి చెందిన చుక్కమ్మ, మొగులమ్మ, సూర్యకళలు మాట్లాడుతూ.. అర్హులైన కుటుంబాలకు ఈ పథకం సకాలంలో అందడం లేదని తెలిపారు. కుటుంబంలో ప్రధాన ఆర్జనదారుడు మరణించినప్పుడు ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూపొందించిన ఈ కీలక పథకం జిల్లాలో సక్రమంగా అమలు కావడం లేదని వారు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు కేవలం 15 మంది లబ్ధిదారులకు మాత్రమే ఎన్ఎఫ్బీసీ కింద సహాయం అందినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 14 వేల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు తెలిసిందని, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ అంచనాల ప్రకారం ప్రతి జిల్లాలో సుమారు వేయి కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో లబ్ధిదారుల సంఖ్య అత్యల్పంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతులు అందజేసినా, ముఖ్యంగా జహీరాబాద్ ప్రాంతంలో ఫాలోఅప్ చేసినప్పటికీ ఎటువంటి గణనీయమైన పురోగతి కనిపించలేదని తెలిపారు. ఇటీవల ఈ అంశం మీడియా దృష్టికి వచ్చినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన అనేక కుటుంబాలు సహాయం అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, తమ కుటుంబ ఆర్జనదారులను కోల్పోయి సంక్షోభంలో ఉన్న కుటుంబాల పరిస్థితి విషమంగా మారిందని పేర్కొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన భవనాలపై జిహెచ్ఎంసి చర్యలు



**ఆమీన్ పూర్ మార్చి 30 (సిరి న్యూస్)** అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోనీ నవ్య రోడ్డులో అనుమతి లేకుండా నిబంధనలు ఉల్లంఘించిన భవనాన్ని సోమవారం పట్టణ ప్రణాళిక అధికారి పవన్ ఆధ్వర్యంలో కూల్చివేయడం జరిగింది. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా రెండు అదనపు అంతస్తులు వేయడంతో అధికారులు గుర్తించి కూల్చేయతలు చేపట్టారు. జిహెచ్ఎంసి పరిధిలో నిబంధనలు పాటించని భవనాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక చేశారు.

# ప్రజావాణికి వినతుల వెల్లువ

- ప్రతి వినతిని నిశితంగా పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ మార్చి,30(సిరిన్యూస్)** ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవా రం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 81 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య,డి. ఆర్.డి. ఓ శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణకు పిలుపు

- ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు




**రామచంద్రపురం, మార్చి 30, (సిరి న్యూస్):** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం మండలం వెలిమెల గ్రామంలో భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని భూగర్భ జలాల సంరక్షణపై అందరూ దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ డి.వైద్యనాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ డి.వైద్యనాథ్, ప్యాక్స్ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నీటి వృథాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విస్తృతంగా చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి ఏవిజికే ప్రసాద్ మాట్లాడుతూ నీరే జీవనాధారం అని పేర్కొంటూ "సేవ్ వాటర్ – సేవ్ లైఫ్" నినాదంతో నీటి ప్రాధాన్యతను వివరించారు. జిల్లా భూగర్భజల శాఖ అధికారి డా. జి. మోహన్ మాట్లాడుతూ రైతులు వర్షపు నీటిని నిల్వ చేసుకునేలా నీటి కుంటల నిర్మాణం చేపట్టాలని, బిందు సేద్యం వంటి నీటి పొదుపు పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా భూగర్భ జలాల సంరక్షణలో ఉత్తమంగా కృషి చేసిన మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, జహీరాబాద్ మరియు హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్ లిమిటెడ్, గోవింద్పూర్ సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు, పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

- ప్రజావాణిలో పిర్యాదులను స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్






**మెదక్ మార్చి,30(సిరిన్యూస్)**<చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ అన్నారు.సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, వివాదాలు,పోలీసు సంబంధిత ఇబ్బందులను అదనపు ఎస్పీ కి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు.అందిన పిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్హెచ్ఓలతో ఫోన్లో మాట్లాడి, సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు.పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నిర్భయంగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు.పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.

# ఏప్రిల్ 2న గ్రామసభలు నిర్వహించాలి





**సిద్దిపేట మార్చి 30( సిరి న్యూస్ )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణకు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన గ్రామసభ కార్యక్రమం నిర్వహించి అన్ని శాఖలకు సంబంధించిన పథకాల అమలు పూర్తి వివరాలను గ్రామ సభలో ప్రజలతో పంచుకోవడం జరుగుతుంది కాబట్టి అన్ని శాఖలు పూర్తి వివరాలను గ్రామాల వారీగా సిద్ధం చేసి ఆయా మండలాల ఎంపీడీవోలకు పంపించాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్, సన్నబడ్లకు బోనస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర అన్ని పథకాల వివరాలను అందించడంతోపాటు లబ్ధిదారులచే సభలలో మాట్లాడించాలని అన్నారు. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ప్రైమరీ స్కూల్ నుండి ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం , ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ ఇంటర్మీడియట్ విద్యార్థులకు వాహనాల పంపిణీ తదితర కార్యక్రమాల గురించి కూడా చర్చించేందుకు అవసరమైన సమాచారం సేకరించాలని అన్నారు. అదేవిధంగా 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ మాసంలో నిర్వహించనున్న ఆరోగ్యం, రహదారి భద్రత, పిల్లల భద్రత మాదకద్రవ్యాలకు నో.. కార్యక్రమాలను కూడా నిర్వహించాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై కఠిన చర్యలు.. యువత జాగ్రత్తగా ఉండాలి




**రామచంద్రపురం, మార్చి 30, (సిరి న్యూస్):** భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురంలోని ప్రభుత్వ ఐటీఐలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సెమినార్‌తో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడి స్టార్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని రామచంద్రపురం ఏసీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఎవరైనా డ్రగ్స్ కార్యకలాపాల్లో పాల్గొంటే ఉపేక్షించబోమని హెచ్చరించారు. డ్రగ్స్ అలవాటు పడితే వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబ భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అమీన్పూర్ సీఐ నరేష్ మాట్లాడుతూ యువత కష్టపడి చదివి జీవితంలో స్థిరపడాలని సూచించారు. చదివే వయసులో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, కష్టపడి చదివితేనే మంచి ఉద్యోగాలు సాధించి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య మాట్లాడుతూ యువత దేశ చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. భగత్‌సింగ్ వంటి విప్లవ వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం అందరికీ అందేలా పోరాటాలు కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేస్తున్నారని, విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్, సీఐటీయూ నాయకులు పిల్లి శ్యాంసుందర్, మధు, డివైఎఫ్ఐ ఏరియా కన్వీనర్ హరినాథ్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు లాలు, సాయికుమార్, అశ్విని, ఐటీఐ అధ్యాపకులు అశోక్, మెడి స్టార్ హాస్పిటల్ సిబ్బంది శశిధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# సెల్ ఫోన్లు అందజేత




**పాపన్నపేట్ మార్చి 30(సిరి న్యూస్) :** ఇటీవల వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు పాపన్నపేట ఎస్ఐ సార శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 10 ఫోన్లో ను బాధితులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ ప్రాంతాలలో 485 ఫోన్లు పోగొట్టుకోగా, ఇప్పటికీ 92/44 శాతం 449 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- వెటర్నరీ అసిస్టెంట్ సర్జరీ డాక్టర్ ప్రియాంక



**కొల్చారం, మార్చి 30, (సిరి న్యూస్)** కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని రంగంపేట వెటర్నరీ అసిస్టెంట్ సర్జరీ డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ రైతులు తమ పాడి పశువులను గాలికుంటు వ్యాధి నుంచి రక్షించేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. పాడి పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే పాలు తగ్గడం పశువులు బలహీన పడటం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. పశువులకు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశు వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లన్న జాతర వేడుకలు



**జిన్నారం మార్చి 30 సిరి న్యూస్** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి పెండల మల్లేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ... మల్లన్న స్వామివారి ఆశీస్సులు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. మల్లన్న స్వామి జాతర వేడుకలు వైభవంగా జరుగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీతారాం యాదవ్, టి నరసింహ ముదిరాజ్, దుర్గయ్య యాదవ్, ప్రభాకర్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, పాండు యాదవ్, లింగ, రామకృష్ణ, చందు, శీను, రాజు, యాదవ్ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక సీజ్



**పాపన్నపేట్ మార్చి 30 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని కొడపాక గ్రామంలో సోమవారం రోజు అక్రమంగా డప్పు చేసి, నిలువచేసిన ఇసుక కుప్పలను సీజ్ చేసినట్లు రెవెన్యూ ఆర్ ఐ సత్తుస్వామి తెలిపారు. కొంతమంది రాత్రిపూట ట్రాక్టర్ల పై మంజీరా నది తీరం నుండి ఇసుకను తీసుకొచ్చి నిలువ చేసుకుంటున్నట్లు సమాచారం మేరకు సీజ్ చేశామని తెలిపారు. సుమారు 7 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుకను తీసుకువచ్చే ట్రాక్టర్లను కూడా సీజ్ చేస్తామని తెలిపారు.